జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 30 | జనవరి | 2026 ◆ పేజీలు : 7



## వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ క్లాసులు నిర్వహించాలి
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై భక్తరామదాసు కళా క్షేత్రంలో విద్యాశాఖ అధికారులు, ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం ఇంగ్లీష్ పఠనా సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని

మిగతా 2 లో...





### పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి....

- జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ల ఘటం...
- ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి....

**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి:** ఖమ్మం రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు

మిగతా 2 లో...




### శాంతి భద్రతల పరిరక్షణకై

# పటిష్ట చర్యలు

- గంజాయి పై ప్రత్యేక నిఘా
- యువతలో పరివర్తనకై పోలీస్ శాఖ ప్రత్యేక సదస్సులు
- వైరా ఏసిపి సారంగపాణి

**మధిర ప్రజాజ్యోతి :** అంతరాష్ట్ర సరిహద్దు కలిగిన సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల విషయమై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వైరా ఏసిపి సాదుల సారంగపాణి తెలిపారు. గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న నామినేషన్ దాఖలు కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆ ప్రాంతంలో పోలీస్ బందోబస్తును స్వయంగా ఆయన మధిర సీఐ దోమల రమేష్ తో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఆయనకు స్టేషన్ ఎస్హెచ్ఓ ఎస్ఐలు ఇతర సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన విలేకరులతో చిట్ చాట్ గా మాట్లాడుతూ మధిర టౌన్ రూరల్ సర్కిల్ అంతరాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నాయని

మిగతా 2 లో...

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ... లా&ఆర్డర్



2 లో...

# గురుకులంలో శునకాల స్వైర విహారం

## భయం గుప్పెట్లో బాలికలు



- కడుపునిండా తిని కన్నారా సేద తీరుతున్న శునకాలు
- పిల్లలు తినే సమయంలో పిల్లల మధ్యనే డైనింగ్ హాల్ లో సంచారం
- పిల్లలు మంచి నీరు తాగే పంపుల వద్దే శునకాల జలకాలు
- శునకాలు సేద తీరు టకు పిల్లల బ్యాగులే పరుపులు
- వింత చర్మ వ్యాదులతో శునకాలు విద్యార్థినిల మధ్యనే నిత్య సంచారం
- స్కూల్ లోపల మెట్ల క్రిందనే శునకాల ప్రసవాలు
- పిల్లలు పడుకునే డార్మెట్రి బాత్ రూమ్స్ లో స్కూల్ లో క్లాస్ రూమ్స్ లో మల మూత్ర మరియు మలినాల విశర్జన తో దుర్గందం

**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** మండల కేంద్రం లో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల శునకాలకు నిలయం గా మారి పిల్లల మధ్యనే తిరుగుతూ వారి వెంటపడి తరుముతూ పరిగులు పెట్టించి గాయాలకు గురిచేస్తున్నాయి పిల్లలు తెల్లవారు జామున గ్రౌండ్ కు వచ్చిన సమయంలోని చీకటి లో వారి వెంటపడి పరుగులు పెట్టించడం తో వాటి బారిన పడకుండా పరుగులు తీస్తు గాయాల పాలవడమే కాక పిల్లలు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం

మిగతా 2 లో...

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ... లా&ఆర్డర్...



**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :** ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వెంకటగిరిలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ బందోబస్త్ పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించరు.

## శాంతి భద్రత ల పరిరక్షణకై పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

దీని ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిషేధిత గంజాయి ఇతర మత్తు పదార్థాలు తరలించే అవకాశం తో పాటు రైల్వే కారిడార్ ద్వారా నేరస్తులు చోరీలకు నేరాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని, దీనికై ప్రత్యేకంగా సరిహద్దుల వద్ద పట్టిష్టమైన నిఘా ను ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోలింగును ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అక్రమ కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిష్టమైన ప్రణాళికతో సిబ్బందిని వినియోగించడం జరుగుతుందని తెలిపారు. మధిర ప్రాంతం చారిత్రాత్మకమైన ప్రాంతంగా ఉన్నదని గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఉన్న యువతలో క్రీడలు ఉన్నత విద్యల పట్ల అవగాహన కల్పించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే విధంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునే విధంగా పోలీస్ శాఖ ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను దూరం చేసే విధంగా గంజాయి రహిత సబ్ డివిజన్ గా నిలిపేందుకు కృషి చేస్తానని ఎసిపి సారంగపాణి తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ చేపడుతున్న విధి నిర్వహణ బాధ్యతలలో అన్ని వర్గాల ప్రజలు వారి దృష్టికి వచ్చిన నేరసంబంధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించి సహకరించాలని ఏసిపి కోరారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి...)

వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం స్థానిక శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లతో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.మండలాల్లో స్కూల్స్ వారిగా విద్యార్థుల పఠనా సామర్థ్యం ఫలితాలపై సమీక్షిస్తూ,ప్రధానోపాధ్యాయులు, మండల విద్య శాఖ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేస్తూ, ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈసిఆర్ ప్రారంభించిన మొదటి వారం నుండి విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, ఇది పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు.రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేస్తూ మంచి ఫలితాలను అందిస్తున్న ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ అన్నారు.ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల



బోధన ఉండాలని అన్నారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ మెటీరియల్ లో పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది సాధన చేసే విధంగా పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. జిల్లాలో ఉత్తమ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని, విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు.ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని, కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ లో యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు ఏ స్థాయిలో ఉన్నయో అప్ డేట్ చేయాలని అన్నారు.ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాల హాజరు శాతం పెంచాలని, పూర్తి హాజరు శాతంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు.ఉపాధ్యాయుల హాజరు అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనుమతి లేని గైర్హాజరును ఉపేక్షించేది లేదని కలెక్టర్ అన్నారు. వంద శాతం పాఠశాలల అసెస్మెంట్ పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు.ఫిబ్రవరి నెల చాలా కీలకమని కలెక్టర్ అన్నారు. లక్ష్య సాధనకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు చొరవ చూపాలన్నారు. వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎం అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. 3వ తరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మీరు చేసే కృషితో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారన్నారు.సమావేశ అనంతరం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు మంచి ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా అధికారులను కలెక్టర్ సన్మానించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఇవో దీక్షారైనా, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో శునకాల స్వైర విహారం

(మొదటి పేజీ తరువాయి...)

భోజనం సాయంత్రం స్నాక్స్ రాత్రి భోజనం చేస్తున్న సమయంలోని వారి మధ్యనే తిరుగుతూ గద్దిస్తే పిల్లల మీద ఎగబడుతూ ఇబ్బంది పడుతూ ఉంటే గత్యంతరం లేక వాటి మధ్యనే భోజనం టిఫిన్ లు చేస్తూ ఇబ్బంది పడుతూ వున్నారు అలానే పిల్లలు ఒంటరిగా త్రాగే నీటి కోసం , వాష్ రూంమ్ కి వెళ్లే సమయం లో కూడా వారి వెంట పడి పరుగులు పెట్టించడం తో క్రింద పడి గాయాల పాలవుతూ ఇబ్బంది పడుతున్నారు అలానే పిల్లలు బ్యాగులు గుంజుకొని వాటిని చించి వాటి మీద పడుకోవడం తో చేసేదేమి లేక వాటిని వదిలేసి పోతున్నారు చివరికి పడుకునే డార్మెట్రి బాత్ రూమ్స్ లో క్లాస్ రూమ్స్ లో వాటి మల మూత్రాలను మాలినాలను విసర్జిస్తూ వున్నా పట్టించుకునే వారు గాని వారి గోడు వినే వారు లేక మానసికంగా ఇబ్బందులు పడుతూ గడుపుతున్నారు గద్దిస్తే వెంటపడుతూ ఊరికిస్తూ ఉంటే భయంతో పరుగులు తీస్తు ఇబ్బందులు పడుతున్నారు చివరికి స్కూల్ లోపల మెట్ల క్రిందనే పిల్లలు చేయడం కోస మెరుపు అందులోనూ గురుకులం లో తిరిగే కుక్కలకు వింత చర్మ వ్యాదులతో వున్న శునకాలు ఉండటంతో వాటి వల్ల ఆపిల్లకు అనారోగ్య సమస్యలు తెలెత్తు తాయని పిల్లలు తల్లి తండ్రులు అందోళన చెందుతున్నారు అట్టి విషయాన్ని ప్రిన్సిపాల్ గారి దృష్టికి తీసుకు వెళ్లగా చెప్పిన ప్రతి సారి చూస్తున్నాము చేయిస్తాము ఎంపీడీఓ గారికి లెటర్ పెట్టామని గత కొన్ని నెలలు గా పదే పదే చెపుతూ అడిగినప్పుడల్లా పిల్లలతో రాళ్లు వేయిస్తూ తాత్కాలిక చెర్యలు తీసుకోటూ వెళుతున్నారు తప్ప సమస్య పరిస్క పరిస్క రించడం లేదు గతంలో ఒక పాప కుక్కలు వేంటపడగా పరిగెత్తే సందర్భంలో కుక్కల పళ్ళు గీరుకు పోవడం జరిగినా ఈ కుక్కల సమస్యకు శాస్వత పయిస్కారం చూపక పోవడం గమనార్హం అందులోనూ ఇక్కడ ప్రిన్సిపాల్ గారికి ఇప్పుడు డీ సి ఓ గా పదోన్నతి రావడంతో జిల్లా అధికారిగా అన్ని స్కూల్స్ లో సమస్యలు లేకుండా చూడటానికి విజిటింగ్స్ వెళుతూ ఈ స్కూళ్ ల్లో సమస్య చెప్పుకోవడానికి కూడా అందుబాటులో లేరు కనుక ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఈ కుక్కల సమస్యకు శాస్విత పరిస్కారం చూపాలని వాటి బారినుండి పిల్లలను కాపాడాలని పేరెంట్స్ కోరుతున్నారు



# తండ్రి సంకల్పం...
# తనయుడు విజయం





**ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు, ఆద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ నారగాని రాంప్రసాద్ పుట్టినరోజు వేడుకలు సేవయే పరమావధిగా అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ నారగాని రాంప్రసాద్ పుట్టినరోజు వేడుకలు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** సేవలో నాన్న అడుగుజాడలు ఆశయంలో పేదల సంక్షేమం. వెరసి డాక్టర్ నారగాని రాంప్రసాద్.కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో పుట్టి, నేడు వేలాది మందికి ప్రాణదాతగా నిలుస్తున్న ఆద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ నారగాని రాంప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఆద్య హాస్పిటల్ ప్రాంగణం లో ఘనంగా నిర్వహించబడ్డాయి.

### వంశీయుల వారసత్వం – సేవా గుణం

నారగాని సత్యనారాయణ,సామ్రాజ్యం దంపతుల ప్రథమ సంతానమైన రాంప్రసాద్, ఒక సామాన్య కుటుంబం నుండి అసామాన్య స్థాయికి ఎదిగారు.తండ్రి సత్యనారాయణ తొలినాళ్లలో గ్రామంలో ఆర్.ఎం.పి వైద్యుడిగా సేవలందిస్తూ, తదుపరి ఆర్టీసీ కండక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. తండ్రి వృత్తిరీత్యా ఎంతోమంది పేద రోగులకు చికిత్స అందించడం చూస్తూ పెరిగిన రాంప్రసాద్ లో, చిన్ననాటే "ప్రజా సేవ" అనే బీజం బలంగా నాటుకుంది.

### తండ్రి సంకల్పం – తనయుడి విజయం

తన కుమారుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండి, నిరుపేదలకు వైద్య సేవలు అందించాలన్న తండ్రి ఆకాంక్షను నెరవేర్చేందుకు రాంప్రసాద్ అహర్నిశలు శ్రమించారు. తండ్రి పర్యవేక్షణలో పెరిగిన ఆయన, కష్టపడి చదివి వైద్య విద్యను పూర్తి చేసి, నేడు ఒక ప్రతిష్టాత్మక హాస్పిటల్ అధినేతగా ఎదిగారు.ఆద్య హాస్పిటల్

### బడుగు బలహీన వర్గాల అండ

ఖమ్మం నగరంలో ఆద్య హాస్పిటల్ స్థాపించిన నాటి నుండి డాక్టర్ రాంప్రసాద్ కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా, మానవీయ కోణంలో వైద్యం అందిస్తున్నారు.ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తూ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు.నా తండ్రి నేర్పిన సేవా దృక్పథమే నన్ను ఈ స్థాయికి చేర్చింది. పేద ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, వారి ప్రాణాలు కాపాడడమే నా జీవితాశయం. నా పుట్టిన రోజు సందర్భంగా నాపై అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

### డాక్టర్ నారగాని రాంప్రసాద్ ఘనంగా వేడుకలు

పుట్టినరోజు సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది, మిత్రులు మరియు కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఆయనను ఆశీర్వదించారు. జిల్లాలోని పలువురు ప్రముఖులు, రోగులు హాస్పటల్ సిబ్బంది ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పల్లిపాడు నుండి ఆద్య హాస్పిటల్ వరకు డాక్టర్ నారగాని రాంప్రసాద్ స్ఫూర్తిదాయక ప్రస్థానం.





సేవకు స్వగ్రామమే పునాదిగా, లక్ష్యానికి పట్టుదలే ఊపిరిగా ఎదిగిన అరుదైన వ్యక్తిత్వం డాక్టర్ నారగాని రాంప్రసాద్. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో జన్మించిన ఆయన, తన ప్రాథమిక విద్యనంతా (1వ తరగతి నుండి 10వ తరగతి వరకు) స్వగ్రామమైన పల్లిపాడు లోనే పూర్తి చేశారు. మట్టి మనుషుల మధ్య పెరిగిన ఆయనకు, గ్రామీణ ప్రజల కష్టాలు,వైద్య అవసరాలపై చిన్నతనం నుండే అవగాహన ఏర్పడింది. పదో తరగతి అనంతరం ఉన్నత విద్య కోసం ఖమ్మం చేరుకున్న ఆయన, స్థానిక స్కాలర్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. వైద్యుడిగా మారి పేదలకు సేవ చేయాలన్న తండ్రి సత్యనారాయణ ( రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్) సంకల్పానికి అనుగుణంగా, ఖమ్మంలోని ప్రముఖ మమత మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్,ఎండి పట్టాలను విజయవంతంగా అందుకున్నారు. సొంత జిల్లాలోనే అత్యున్నత వైద్య విద్యను అభ్యసించి, అదే గడ్డపై ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకోవడం ఆయనకు ప్రజలపై ఉన్న మమకారానికి నిదర్శనం. గురువారం పుట్టినరోజు సందర్భంగా ఆద్య హాస్పిటల్‌లో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. "నా చదువు, నా ఎదుగుదల అంతా నా సొంత జిల్లా ప్రజల మధ్యే సాగింది. పల్లిపాడులో మొదలైన నా ప్రయాణం, నేడు ఆద్య హాస్పిటల్ ద్వారా వేలాది మందికి వైద్యం అందించే స్థాయికి చేరినందుకు గర్వంగా ఉంది. నిరంతరం ప్రజా సేవలోనే నా జీవితం అంకితం" అని భావోద్వేగంగా పేర్కొన్నా డా నారగని రాంప్రసాద్

# బ్యాంకులో ఉత్తమ ఫలితాలు...

## మేనేజర్ మున్నాకు ఏపీఎం, సీసీల ఘన సన్మానం




**తిరుమలాయపాలెం, జనవరి 29 (ప్రజా జ్యోతి)** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సుబ్లేడు శాఖలో గత రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్న మేనేజర్ షేక్ మున్నా సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి బ్యాంకులో లావాదేవీలు గణనీయంగా పెరిగి ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయని ఖాతాదారులు సంతోషం వ్యక్తం చేశారు. బ్యాంకుకు వచ్చే ప్రతి వ్యక్తితో చిరునవ్వుతో, క్రమశిక్షణతో, ఓర్పుతో మాట్లడుతూ వారి సమస్యలను పూర్తిగా అర్థమయ్యేలా వివరించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోందని ప్రజలు కొనియాడారు. రైతులు, మహిళా సంఘాలు, డ్వాక్రా గ్రూప్ సభ్యులకు అవసరమైన రుణాలు, ప్రభుత్వ పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో బ్యాంకుపై నమ్మకం మరింత బలపడిందని తెలిపారు. తిరుమలాయపాలెం మండల ఏపీఎం కలకోటి సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడంలో మేనేజర్ షేక్ మున్నా విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో వివరించి సమస్యల పరిష్కారంలో ముందుండటం వల్ల బ్యాంకుపై నమ్మకం మరింత పెరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాసేవలో నిజాయితీ, అంకిత భావం, ఉత్తమ పనితీరుతో విశేష సేవలు అందించినందుకు గాను 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా మేనేజర్ షేక్ మున్నాకు ప్రశంసాపత్రంతో పాటు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు. ఇదే విధంగా గత సంవత్సరం 2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా షేక్ మున్నాను జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రంతో సన్మానించిన విషయం విశేషం. వరుసగా రెండేళ్లపాటు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం ఆయన సేవలకు నిదర్శనంగా నిలిచింది. ఈ సేవలకు గుర్తింపుగా ఏపీఎం కలకోటి సంపత్ కుమార్ నేతృత్వంలో సీసీలు, సిబ్బంది కలిసి మేనేజర్ మున్నాను శాలువాతో ఘనంగా సన్మానించి బొకే అందజేశారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ బ్యాంకు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మున్నా సేవలు యువ బ్యాంకు ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, వివోఏలు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

## ఏడు వార్డుకి నామినేషన్ దాఖలు చేసిన పణితి సైదులు




**ఖమ్మం వైరా జనవరి 29 ప్రజాజ్యోతి :** వైరా పురపాలక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గురువారం మంచి రోజు కావడంతో నామినేషన్లు అధికంగా వచ్చాయి. ఏడవ వార్డు నుండి పోటీ చేయనున్న పణితి సైదులు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పోటు మధు, సరిపుడి కోటేశ్వరావు చెరుకూరి శ్రీను, పాస్టర్ పౌల్ పనీత వెంకటేశ్వర్లు, సేక్ జానీ, బుజ్జి, కాసిమాల జ్యోతి, రాధా, వెంకన్న, సల్మాన్, కాంద్ర శీను, షేక్ అక్బర్, రాధా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చదవటం రాయటములో ప్రతిభ కనబరిచిన గేటు కారేపల్లి విద్యార్థులు.




**కారేపల్లి, జనవరి 29,ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ వినూత్నంగా ప్రవేశపెట్టినటువంటి ప్రతి విద్యార్థి చదవటం రాయటం అనే ప్రోగ్రాం జిల్లాలో గల పాఠశాలలో ప్రవేశపెట్టారు. అందులో భాగంగా ప్రతి విద్యార్థి చదవటం, వ్రాయటం లెక్కలు చేయడం అనే అంశాలపై ఖమ్మం జిల్లాలో నాలుగు పాఠశాలలు ఎంపిక కాబడినాయి. ఎంపిక అయిన వాటిలో సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి ప్రాథమిక పాఠశాల ఎంపిక అయినది. అందుకు గాను గేటుకారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల యొక్క ప్రతిభ గుర్తించి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. రాధని గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా విద్యాశాఖ అధికారి సన్మానించి మెమొంటోను అందజేశారు. విద్యార్థులు ఈ ప్రోగ్రాం లో ప్రతిభ కనబరిచే విధంగా విద్యార్థులను తయారుచేసిన ప్రధాన ఉపాధ్యాయుల్ని ఎంఈఓ, డి.జయ రాజు, గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి కే. అనూష, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## ఆశ్రమ బాలికల హైస్కూల్ లో మెడికల్ క్యాంపు



**కామేపల్లి ప్రజాజ్యోతి** కామేపల్లి మండలంలోని ఆశ్రమ బాలికల హైస్కూల్లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దగ్గు జలుబు జ్వరానికి టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగింది ముఖ్యంగా హాస్టల్లో ఉండే పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత మీద అవగాహన కల్పించడం జరిగింది పరిసరాల పరిశుభ్రత పరిశుభ్రమైన నీరు త్రాగడం వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా నీటి ద్వారా కీటక జనిత వ్యాధులు ద్వారా మరియు అంగస్ ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నెహ్రూ హెచ్ ఈ ఓ కే వెంకటేశ్వర్లు హాస్టల్ వార్డెన్ స్వర్ణలత టీచర్ ఇందిరా ఉష మరియు ఎల్ విజయ ఆశ పాల్గొన్నారు.

## త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి కి 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు-2026' ప్రదానం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి ని అత్యున్నత పురస్కారం వరించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధృవీకరించిన,ఈయూ మీడియా ఆధ్వర్యంలో బెంగళూరు లో నిర్వహించిన 'ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్'లో ఆయనకు రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు-2026 అందజేసారు.విద్యాబోధనలో వినూత్న పంథాను అనుసరిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి (హోలీస్టిక్ లెర్నింగ్) త్రివేణి విద్యా సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు.త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా ఐఐటీ మరియు నీట్ ఫౌండేషన్ కోర్సులలో నాణ్యమైన విద్యను అందిస్తూ,వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు.యువతను కేవలం చదువులో మాత్రమే కాకుండా, క్రమశిక్షణ మరియు నైపుణ్యాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే త్రివేణి విద్యా సంస్థల లక్ష్యం" అని ఈ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలియచేశారు.ఈ గౌరవప్రదమైన అవార్డు దక్కడం పట్ల త్రివేణి పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి కి అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు కుమారుడు

### పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నాగోల్ రాక్ టౌన్ కాలనీలోని పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకుడు సామ్రాట్ గుప్తా కుమారుడు తర్షిత్ తేజ ను ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తర్షిత్ తేజ ఆరోగ్య పరిస్థితిని, రోడ్డు ప్రమాదం జరిగిన తీరును సామ్రాట్ ను అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లాలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న హర్షిత్ తేజ తన బంధువులతో కారులో వెళుతుండగా లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో తర్షిత్ తేజ కుడికాలు, కుడి చేయి విరిగాయి. పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో రేపు సర్జరీ చేయనున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య సామ్రాట్ కు అతని భార్యకు ధైర్యం చెప్పి మందుల ఖర్చుల కోసం ఐదు వేలు సహాయం చేశారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు పౌష్టికాహారం అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

## ఇందిరా మహిళా శక్తి లో భాగంగా నాటుకోడి పిల్లలను అందించిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి :** ఎర్రుపాలెం మండలం కాచవరం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఎఫ్ ఏ ఎం నుంచి నాటుకోడి పిల్లలు 750 లబ్ధిదారులు కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసి మధిర చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. మండల ఏపీఎం హరినారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజాలకు పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యం తో రాష్ట్రా ప్రభుత్వం ఈ నాటుకోడి పిల్లలు ను మహిళా సంఘ సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది. కావునా అందరు సంఘ సభ్యులు ఈ అవకాశం ఉపయెగించు కోవాలని చెప్పడం జరిగింది. ఒక్కక్క కోడి పిల్ల 250 నుంచి 1 కేజీ వరకు ఇవ్వడం జరుగుతుంది. 250 గ్రామల కోడిపిల్ల 140–150 రూపాయలు 1 కేజీ కోడి పిల్ల 350 రూపాయలు కు ఇవ్వడం జరుగుతుంది. వీటిని సంఘ సభ్యులకు అప్పు గా ఇవ్వడం జరుగుతుంది. వాటిని వాయిదా ప్రకారం చెల్లించాలని చెప్పడం జరిగింది. కోడి పిల్ల పెద్దది అయ్యాక సవత్సరానికి 120–140 కోడి గ్రుడ్లు పెడతాయి. ఒక్కక్క గ్రుడ్డు 18 రూపాయలు చొప్పున మహిళా మార్ట్స లో కొనుగోలు చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. కేజీ మాంసం 650 ఉంటుంది. ఇలా ఎంతో లాభందయాకము గా ఉంటుంది అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, లక్ష్మిపురం సర్పంచ్ నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సీసీ లు, వివో లు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# వి ఆర్ ఎం మీడియా కేలండర్ ఆవిష్కరించిన ఇన్స్పెక్టర్ పి వెంకన్న

**బోనకల్ ప్రజా జ్యోతి** స్థానిక బోనకల్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ పి వెంకన్న ఆధ్వర్యంలో వి ఆర్ ఎం మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది, ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పోలీసులతో పాటు మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు, అదేవిదంగా వి ఆర్ ఎం మీడియా కు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమం లో వీఆర్ఎమ్ మీడియా సీఈఓ ఎలుగోటి వెంకట్,బోనకల్ రిపోర్టర్ తుమ్మలపూడి శ్రీనివాస రావు,యాంకర్ మల్లెల శిల్పచౌదరి, ఖమ్మం రిపోర్టర్ చిన్నంశెట్టి రాంబాబు పాల్గొన్నారు.



# వైరా పురాన్ని బిఆర్ఎస్ పరం చేస్తాం - పువ్వాడ, నామ



**ఖమ్మం వైరా: జనవరి 29 ప్రజా జ్యోతి** వైరా పురపాలకం బిఆర్ఎస్ పరమవుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం వైరాలో పురపాలక చైర్పర్సన్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కట్ట స్వరూప రాణి నామినేషన్ ప్రక్రియలో భాగంగా వైరా వచ్చిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఆ పార్టీ తాత్కాలిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అస్తగతం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ మాజీ ప్రతిపక్ష నాయకుడు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, వైరా పురపాలకం బిఆర్ఎస్ పరమవుతుందని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు వేళ్ళల్లో వ్యవస్థల్ని ఖూనీ చేసిందని విమర్శించారు. రాబోవు కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధిమ వ్యక్తం చేశారు. తెలంగాణలో జరగబోయే మున్సిపల్, కార్పొరేషన్, ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని ఆయన అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్ల పనిచేసి అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని చెప్పారు. సిపిఎం పార్టీతో పొత్తుతో ఉన్న మున్సిపాలిటీ కచ్చితంగా బిఆర్ఎస్, సిపిఎం అలివేన్స్ లో పురపాలకం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు, సీనియర్ నాయకులు ధూళిపాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, కట్టా కృష్ణార్జున అభ్యర్థి కట్టా స్వరూప రాణి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, ఎనమద్ది శ్రీనివాసరావు, గడ్డ వెంకటేశ్వరావు, కట్ట శేఖర్, కట్ట నరసింహారావు, రాములమ్మ, రాణి, ధూళిపాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియా బుక్ చేసుకోండి

## మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎరువుల పంపిణీలో అనేక ఇబ్బందులు పడుతున్న రైతులు కష్టాలను సులభతరం చేసే ప్రక్రియలో భాగంగా బుకింగ్ యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధానం ద్వారా రైతులకు పంపిణీ పెరుగుతుందని డీలర్ షాపుల వద్ద రోజుల తరబడి క్యూ లైన్లో నిలబడే గందరగోళ్ళ పరిస్థితి లేకుండా పారదర్శకంగా ఉంటుందని ఎర్రుపాలెం మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట భూమి విస్తరణ ఆధారంగా న్యాయమైన కేటాయింపులు జరుగుతాయని ముఖ్యంగా కౌలు రైతులకు కూడా యూరియా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ దగ్గరైనా,ఏ సొసైటీలోనై ఈ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకునే వెసులు బాటు ఉంటుందన్నారు. ఇదే క్రమంలో ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల్లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేసుకోవచ్చని, ఏదైనా పరిస్థితుల్లో 24 గంటల్లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతోందని మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకా లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకుని అవకాశం ఉందన్నారు. కౌలుదారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌవులు తీసుకున్నారో వారి యొక్క పట్టాదారు పాసుబుక్ నెంబర్ ద్వారా బుక్ చేసుకోవచ్చని ఈ సదవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని సాయి శివ తెలిపారు.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అబ్జర్వ్ అధికారి పవన్ కుమార్



**కల్లూరు, జనవరి: 29 ప్రజాజ్యోతి** గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నామినేషన్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు. కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను మరియు అభ్యర్థులు కొరకు ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు. సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సహకారతో ప్రభుత్వ పాఠశాలలో స్టీల్ స్టీల్ గ్లాసులు పంపిణీ



**కామేపల్లి ప్రజా జ్యోతి :** కామేపల్లి మండలంలోని నెమలిపురి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో బడి వయసు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను ఎదగాలని నెమలి పూరి తండా గ్రామ సర్పంచ్ భూక్యాల్ బలరాం నాయక్ ప్రధానోపాధ్యాయుడు గుడి శ్రీనివాసరావు పాల్గొన్నారు . నెమలిపురి తండా పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ తాగటానికి ఉపాధ్యాయుల సహకారంతో సమకూర్చిన స్టీల్ గ్లాసులను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించబడుతుందని విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు అదేవిధంగా భోజనం ఉచిత పుస్తకాలు యూనిఫామ్స్ ఒంటి సౌకర్యాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు రుణాల వెంకన్న ఏ రాము అంగన్వాడి సిబ్బంది మధ్యాహ్న భోజన వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 9 వ వార్డులో నామినేషన్ దాఖలు చేసిన కళ్యాణపు కృష్ణకుమారి



**కల్లూరు, జనవరి: 29 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణ కేంద్రంలోని లోకవరం గ్రామం నుండి తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ గా కళ్యాణపు కృష్ణకుమారి వెంకటేశ్వర రావు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం తమ గ్రామం నుండి భారీ జన సంద్రంతో నామినేషన్ కేంద్రానికి అధిక సంఖ్యలో బైక్, ఆటో, కారుల ర్యాలీతో కోలాహలంగా మద్దతుదారులతో కలసి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. 50 సంవత్సరాల రాజకీయ అనుభవంతో కళ్యాణపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కల్లూరు తొలి మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డులో కళ్యాణపు కృష్ణకుమారి వెంకటేశ్వర్లు ఎన్నికల పోటీలో పాల్గొనడం మరియు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని బరిలో తమను ఆదరించండి గ్రామ అభివృద్ధి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్కా రెడ్డి వెంకటరెడ్డి, బస్వి రెడ్డి, బెల్లంకొండ రామకృష్ణ ,ఆళ్ల రాంబాబు, మరియు అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ 19వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మలాది శిరీష నామినేషన్



**తిరుమలయపాలెం మండలం 29 జనవరి :** ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తరఫున మలాది శిరీష ( మల్లయ్య కుమార్తె) అధికారికంగా ఎన్నికల బరిలోకి దిగుతూ నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు ఎన్నికల అధికారికి ఆమె తన నామినేషన్ పత్రాలను సమర్పించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నామినేషన్ సందర్భంగా వార్డు ప్రాంతం మొత్తం కాంగ్రెస్ శ్రేణుల సందడితో నిండిపోయింది. పార్టీ జెండాలతో, నినాదాలతో అభ్యర్థికి మద్దతుగా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. ముఖ్యంగా గరికపాటి వెంకట్రావు, , శ్రీ సిటీ , బండి.జగదీష్, బండి సంతోష్, కాకని యశ్వంత్, కుర్రి హస్సేన్, సత్తి యాకయ్య, నర్ర సతీష్ , తాళ్ళ భద్రం మరియు తిప్పట్ల శీను తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “19వ వార్డు ప్రజలు తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతుంది” అని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. అభ్యర్థి మలాది శిరీష మాట్లాడుతూ, “ఈ వార్డు ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను. తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, వీధిదీపాల ఏర్పాటు వంటి ప్రాథమిక అవసరాలను మెరుగుపరచడం నా ప్రధాన లక్ష్యం. ప్రజల సహకారంతో గెలిచి వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాను” అని తెలిపారు. మొత్తంగా 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున మలాది శిరీష నామినేషన్ వేయడం రాజకీయంగా కీలక పరిణామంగా మారింది. రాబోయే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉంటుందో స్థానికంగా ఆసక్తి నెలకొంది.

# సిరిపురం గ్రామంలో ఆటస్థల పరిరక్షణకు యువత ఉద్యమం




**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఆటస్థలం మధ్యలో ఐటీఐ (ITI) భవన నిర్మాణాన్ని చేపట్టవద్దని స్థానిక యువత తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. గ్రామానికి ఏకైక ఆటస్థలాన్ని యథాతథంగా ఉంచి, ఐటీఐ భవనాన్ని ప్రత్యామ్నాయ ప్రాంతంలో నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిరిపురం యువకులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. పిల్లలు, యువత క్రీడలు ఆడుకునేందుకు ఉపయోగపడుతున్న ఈ మైదానం గ్రామానికి ఊపిరి లాంటిదని వారు పేర్కొన్నారు. ఆటస్థలం నశిస్తే భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఐటీఐ ఏర్పాటు చేయడం అభినందనీయమేనని, అయితే అందుకు ఆటస్థలాన్ని బలిచేయడం సమంజసం కాదని యువత అభిప్రాయపడింది. గ్రామంలో ఇతర ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నాయని, అక్కడ ఐటీఐ భవనాన్ని నిర్మిస్తే అందరికీ మేలు జరుగుతుందని వారు సూచించారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించి ఆటస్థలాన్ని కాపాడుతూ న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని యువత కోరింది.

# కల్లూరు మున్సిపాలిటీలో ఒక్కసారిగా ఎన్నికల వేడి..

**రెండవ రోజు నామినేషన్లు విరివిగా ఊపందుకున్నాయి..**

**76 నామినేషన్లు వేసిన అభ్యర్థులు..**

**పార్టీల బీఫామ్ కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు...**





**కల్లూరు, జనవరి: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలోని 20 వార్డులలో బుధవారం నామినేషన్లు ఏ ఒక్కరు వేయకపోగా రెండవ రోజు మొదటి నామినేషన్ మొదటి వార్డు అభ్యర్థి కర్నాటి నాగమణి తొలి నామినేషన్ వేశారు. గురువారం కల్లూరు మున్సిపాలిటీలోని భారీగా నామినేషన్ ల పర్వం కొనసాగింది. 20 వార్డులలో 76 మంది నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి 24 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా బిఆర్ఎస్ పార్టీ నుండి 42 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. భారత జనతా పార్టీ 07 మంది అభ్యర్థులు మరియు జనసేన పార్టీ అభ్యర్థులు 02 స్వతంత్ర అభ్యర్థిగా 01 నామినేషన్లు వేశారు. కల్లూరు మున్సిపాలిటీలో తొలిసారిగా నామినేషన్లు వేసిన కౌన్సిలర్ల అభ్యర్థులు ఉత్కంఠ భరితంగా బీఫాముల కోసం ఎదురుచూస్తున్న మరి కొందరు అభ్యర్థులు నేడు ఆఖరి రోజు కావడంతో భారీ సంఖ్యలో నామినేషన్లు వేసేందుకు బారులు తీరే పరిస్థితి ఏర్పడింది. కల్లూరు మున్సిపాలిటీలో నామినేషన్ వేసే అభ్యర్థుల్లో తడబడ్డారు డమ్మీ నామినేషన్ రాసి గోడపై అంటించి ఈ నమూనా ప్రకారం రాయాలని తెలియపరచాల్సిన అధికారులు ఆదమరిచారు. ఉదయం 10 గంటలకు వచ్చిన అభ్యర్థులు 12 గంటల వరకు సైతం ఒక్క నామినేషన్ కూడాను వేయలేక నామినేషన్ పత్రాలు పూర్తి చేసేందుకు అనేక ఇబ్బందులు పడ్డారు. చివరకు అధికారులు డబ్బింగ్ నామినేషన్ పత్రాన్ని రాసి అభ్యర్థులకు చూపించగా దాని ఆధారంగా మిగతా వారందరూ దరఖాస్తులను త్వరగా పూర్తిచేసి నామినేషన్లు ప్రక్రియ సజావుగా సాగింది అభ్యర్థుల్లో ఉత్కంఠం ఒక్కొక్క వార్డులు ముగ్గురు లేక నలుగురు అభ్యర్థులు నామినేషన్లు విరివిగా వేశారు ఆశావాహులు మరికొందరు వేశారు. ఉత్కంఠ భరితంగా కల్లూరు మున్సిపాలిటీలో ఒక్కసారిగా ఎన్నికల వేడెక్కింది. ఆశావాహులకు టికెట్లు వస్తాయని ఎన్నో రోజులకు ఎదురుచూస్తున్న తరుణంలో వారికి నిరాశ చూపి మరి కొందరికి ఇచ్చి ఇన్నాళ్లుగా కష్టపడిన వారికి తగు న్యాయం చేయలేదంటూ కొందరిలో అసహనానికి గురవుతున్నారు. వారిని బుజ్జి గింపు పనుల్లో ప్రధాన పార్టీల నాయకులు సతమతమవుతున్నారు.





# వైరాలో తేలని అధికార పార్టీ సీట్లు తేలిపోతున్న కాంగ్రెస్.!

**ఉత్సాహంగా బిఆర్ఎస్ జోరుగా ప్రచారం..**



**ఖమ్మం వైరా: జనవరి 29 ప్రజాజ్యోతి** వైరా మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి చైర్పర్సన్ అభ్యర్థిగా కట్ట స్వరూప రాణి రంగంలో రావడంతో రాజకీయ పరిణామాలు మారాయి. ఆమె గురువారం నామినేషన్ వేశారు. ఈ క్రమంలో ఆమె నామినేషన్ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా చేరుకొని బిఆర్ఎస్ తాత్కాలిక క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టారు. ఈ సందర్భంగా మాజీలు మంత్రి, పువ్వాడ, ఎంపీ నామ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు సైనికులవలె పని చేయాలని పిలుపునిచ్చారు. వైరాని కైవాసం చేసుకుంటామని దీమవ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తిచూపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దూరమైందని ప్రత్యమ్యంగా బిఆర్ఎస్ పార్టీని కోరుకుంటున్నారని తెలిపారు. ఆ పార్టీకి సిపిఎం తోడు కావడంతో గెలుపు ఖాయంగా నాయకులు భావిస్తున్నారు. అనంతరం పోటీ చేసే అభ్యర్థులతో కలిసి పాత్రికేయులతో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నేతలు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు

# బొగ్గుల అరుణకుమారి గారికి నివాళ్లు అర్పించిన బీ.ఆర్.యస్ నేతలు

**అరుణ కుమారి గారి దశదిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ , ఎంఎల్సీ తాతా మధు , మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**



**మధిర ప్రజాజ్యోతి** మండలం పరిధిలో జాలిమూడి గ్రామం లో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాతృమూర్తి మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి దశదిన కర్మ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఎంఎల్సీ , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు , మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం బొగ్గుల భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు బిక్కి కృష్ణ ప్రసాద్ చిత్తారు నాగేశ్వరరావు రంగిశెట్టి కోటేశ్వరరావు మోరంపూడి ప్రసాద్ , ముత్యాల వెంకట అప్పారావు చావా వేణు గ్రామ సర్పంచ్ శీలం కోటేశ్వరి వంకాయలపాటి నాగేశ్వరరావు ముత్తవరపు ప్యారీ కూన నరేందర్ రెడ్డి అబ్బూరి రామన్ తాళ్లూరి హరీష్ బాబు దిల్ కుమార్ శీలం కృష్ణారెడ్డి లాయర్ కోట జ్ఞానేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు నామినేషన్ దాఖలు....





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటిరోజు రెండు నామినేషన్ పత్రాలు స్వీకరించగా. రెండవ రోజు గురువారం సుమారు 87 నామినేషన్ పత్రాలను సేకరించారు. మొత్తం 32 వార్డులకు గాను 13 కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఏర్పాటు చేయగా ఏదులాపురం మున్సిపాలిటీలో రెండవ రోజు వెంకటగిరి ఇందిరమ్మ కాలనీ 8వ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి సంఘాని సుశీల నామినేషన్ దాఖలు చేయగా, అదే డివిజన్ నుండి బెందు స్వాతి బి ఆర్ ఎస్ పార్టీ నుండి నామినేషన్ ఆర్ఓ కి అందజేశారు.



చిన్న వెంకటగిరి ఎస్సీ బీసీ కాలనీ జంగాల కాలనీ నుండి,9వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కందుకూరి శేషమ్మ, నామినేషన్ వేయగా, బి ఆర్ ఎస్ పార్టీ నుండి కొట్టే రమాదేవి నామినేషన్ ఆర్వో కి అందజేశారు. పెద్ద వెంకటగిరి, ఎస్సీ కాలనీ మరియు గుడిమల్ల కాలనీ నుండి 12వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి చప్పిడి గోవిందరావు నామినేషన్ దాఖలు చేయగా, బి ఆర్ ఎస్ పార్టీ నుండి మొరిమేకల సత్యనారాయణ నామినేషన్ ఆర్ వో కి అందజేశారు. ఇందిరమ్మ కాలనీ వెంకటగిరి క్రాస్ రోడ్ నుండి13వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా బైరు కోటేశ్వరరావు నామినేషన్ దాఖలు చేయగా, బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కొత్తపల్లి విశ్వేశ్వరావు నామినేషన్ ఆర్వో కి అందజేశారు. మద్దులపల్లి నుండి17వ డివిజన్ సిపిఎం పార్టీ బలపరుస్తున్న బి ఆర్ ఎస్ అభ్యర్థి కర్లపూడి ఇందిరా నామినేషన్ ఆర్వో కి అందజేయగా. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడ్డుగొర్ల కృష్ణకుమారి నామినేషన్ ఆర్వోకి అందజేశారు.





## బోలోరా డీకొని ఇరువురు కు తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, జనవరి 29 ప్రజాజ్యోతి:** రోడ్డు ప్రమాదంలో ఇరువురు కు తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని (కోనాయిగూడెం) అండర్పాస్ వద్ద బోలోరా వాహానం బైక్ ను డీకొట్టింది. ఖమ్మం నుంచి నేలకొండపల్లి వస్తున్న బోలోరా వాహానం, నేలకొండపల్లి నుంచి ఖమ్మం వెళ్లేందుకు హైవే సర్వీస్ రోడ్డు వైపు వెళ్తున్న బైక్ ను అండర్ పాస్ వద్ద డీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజస్థాన్ కు చెందిన వినాయక విగ్రహాల తయారీదారుడు కైలాస్, ఖమ్మం కు చెందిన రాజశేఖర్ లకు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.





## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**సత్తుపల్లి జనవరి29(ప్రజా జ్యోతి)** లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలోని రింగ్ సెంటర్ లో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పొదిలి నారాయణ (60) తన ద్విచక్ర వాహనంపై బట్టలు, ఇతరత్రా సామాన్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే క్రమంలో రింగ్ సెంటర్లో లారీ ఢీకొనటంతో వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందినాడు. మృతుడికి భార్య లక్ష్మి కుమారుడు,కుమార్తె ఉన్నారు. అతని మృతి వార్త తెలుసుకొని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురపాలక ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక కలెక్టరేట్ మొదటి అంతస్తు,ఎఫ్-3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు,సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ.గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె.ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీము లబ్ధిదారుల ఇంటర్వ్యూలు

**కారేపల్లి, జనవరి 29, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలానికి సంబంధించి ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీమ్ లో భాగంగా ఉమెన్ కోటా కింద ₹50,000 యూనిట్ కు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గురువారం సింగరేణి మండల కేంద్రములో గల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమం సిడిపిఓ ఎన్. దయమని, ఎంపీడీవో పి. శ్రీనివాసరావు , ఏటీఎం పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల డాక్యుమెంట్లు, వారి ఆర్థిక-సామాజిక స్థితిగతులను పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన ముగ్గురు లబ్ధిదారులను ఎంపిక చేసి, వారి వివరాలను పై అధికారులకు పంపించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి. రాధమ్మ, ఎం. రమణ, టి. గీత లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

